


సోమవారం 7 జూలై 2025 పేజీలు : 10

# కురుమూర్తి స్వామి సన్నిధిలో ఘనంగా లక్ష పుష్పార్చన



ఆషాడ శుద్ధ తొలి ఏకాదశి సందర్భంగా ఆదివారం సీసీ కుంట మండల పరిధిలోని కురుమూర్తి స్వామి దేవస్థానం అమ్మాపురం గ్రామం తొలి ఏకాదశి సందర్భంగా స్వామివారికి లక్ష పుష్పార్చన ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. స్వామివారికి అర్చకులు పంచామృత అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో అలంకరణ చేశారు. స్వామివారి ఉత్సవా మూర్తి విగ్రహాలను పట్టు వస్త్రాలతో అలంకరణ చేసి మంటపానికి తీసుకొని వచ్చారు

# కన్నుల పండువగా మొహర్రం వేడుకలు

నియోజకవర్గం లోని పలు మండలాలో బాలానగర్,రాజాపూర్ మిడ్జిల్ , నవాబు పేట జడ్చర్ల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో కుల మతాలకతీతంగా మొహర్రం వేడుకలను అత్యంత వైభవంగా కనుల పండువగా నిర్వహించారు. మిడ్జిల్ మండల కేంద్రంతో పాటు బోయిన్ పల్లి, వాడియాల్, మున్ననూర్, కొత్తూరు, వెల్గొమ్ముల, వేముల, మసి గుండ్లపల్లి, రాణి పేట, దోనూర్, వల్లబురావు పల్లి, పూజించారు. మిడ్జిల్ మండల కేంద్రంలో ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు.



# సగం కూడా సాగవలే!



వర్షాభావ పరిస్థితులు వానాకాలం సాగుపై ప్రభావం చూపుతున్నాయి. పత్తి, కంది, మినుము, పెసర లాంటి వర్షాధార పంటలు వేసుకున్న రైతులు అయోమయ స్థితిలో ఉన్నారు. ఇప్పటికే వరి నారుమళ్లు సిద్ధం చేసుకోవాల్సి ఉండగా పెద్ద వర్షాలు లేకపోవడంతో ఆచితూచి అడుగేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఉమ్మడి జిల్లాలో వానాకాలంలో సాధారణ సాగు 18,59,013 ఎకరాలు కాగా ఇప్పటి వరకు సాగైంది 6,45,065 (34.69 శాతం) ఎకరాలు మాత్రమే. గతేడాది సీజన్ ఆరంభంలో వర్షాలు కురవలేదు. గతేడాది ఇదే సమయానికి వివిధ రకాల పంటలు 6,42,251 ఎకరాల్లో సాగు చేశారు. ఈసారి మేలోనే వర్షాలు కురవడంతో పెద్ద ఎత్తున పత్తి విత్తుకున్నారు. తర్వాత వరుణుడు ముఖం చాటేయడంతో దిగాలు చెందుతున్నారు. ఇప్పటి వరకు పత్తి, జొన్న, మొక్కజొన్న, కంది, పెసర, ఇతర వర్షాధార పంటలే సాగు చేస్తున్నారు.

**వరిపై ప్రభావం..**

ప్రస్తుత పరిస్థితులు వరి సాగుపై ప్రభావం చూపుతోంది. ఇప్పటికే నారుమళ్లు ఎదిగి నాట్లు వేసుకునేందుకు సిద్ధమయ్యేవి. ఇప్పటి వరకు నారుమళ్లకే సరిగా నీరందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోర్ల కింద ఉన్న రైతులు మొగ్గు చూపుతున్నారు. దాదాపు 10 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 10 వేల ఎకరాల్లో మాత్రమే సాగైంది. ఆగస్టు చివరి వరకు సాగు చేసుకోవచ్చు జులైలో కురిసే వర్షాలపైనే పంటలసాగు ఆధారపడి ఉంది.

సాగునీటిపైనే ఆశలు...: రైతులు సాగునీటిపై ఆశలు పెట్టుకున్నారు. ఎగువన వర్షాలు పడటంతో ప్రాజెక్టులు జలకళను - మిగతా2లో

# కన్నుల పండువగా మొహర్రం వేడుకలు

-మొక్కులు చెల్లించుకున్న భక్తులు

**నాగర్ కర్నూల్ : జులై 5 (ప్రజా జ్యోతి)** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంతో పాటు నియోజక వర్గం లోని వివిధ మండలాల లోని గ్రామాలలో ఆదివారం భక్తి శ్రద్ధలతో కులమతాలకతీతంగా మొహర్రం వేడుకలను అత్యంత వైభవంగా కనుల పండువగా జరిగాయి.గ్రామాల్లో పీర్లను ఊరేగించి ఉత్సవాలను కులమతాలకు అతీతంగా ప్రజలు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. పీర్లను చూసి మొక్కులు తీర్చుకునేందుకు ప్రజలు పెద్ద ఎత్తున వేల సంఖ్యలో తరలి వచ్చారు.పీర్ల మసీద్‌లలో ప్రత్యేకంగా అలంకరించిన పీర్లకు భక్తులు పూలు, దట్టీలు, కానుకలు సమర్పించారు. మహిళలు ఆటపాటలు, బతుకమ్మలతో సంప్రదాయ నృత్యాలు చేశారు.హిందువులు, ముస్లింలు కలిసికట్టుగా పీర్ల ఎదుట దప్పులతో ఆడిపాడిన అలయ్ తెల్లవారుజామున మొహర్రం వేడుకల్లో భాగంగా పీర్ల సవారీతో గ్రామ వీధుల్లోకి రాగా భక్తులు దారిపోడవునా నీరుపోసి బెల్లం,ఊదు, కుడుకలు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. మొహర్రం వేడుకల్లో అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బాదోబస్తు నిర్వహించారు. మొహర్రం వేడుకల్లో ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు కులమాతాలకతీతంగా



పాల్గొన్నారు. -మొహర్రం పండుగను రాష్ట్ర పబడుగగా జరపాలి -కాంగ్రెస్ మైనారిటీ నాయకుడు ఖాజా బాబా నాగర్ కర్నూల్ మండల మైనార్టీ నాయకుడు ఎమ్.డి.ఖాజా బాబా పెద్దాపూర్ లో ఆదివారం మొహర్రంవేడుకలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొహర్రం వేడుకలను రాష్ట్ర పండుగగా ప్రభుత్వం నిర్వహించాలని అన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి :** ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తాము కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకోలేని దుస్థితి ఏర్పడిందని వెల్లడించారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో యువ నాయకుడు ఏరువ సాయిప్రసాద్ యాదవ్‌తో పాటు కాంగ్రెస్, బీజేపీలకు చెందిన యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా కింద రూ. 15వేలు ఇస్తామని, ఆసరా పింఛన్లు రూ. 4వేలు , కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని మోసం చేశారరని ఆరోపించారు. మహిళలకు రూ. 2,500ఇస్తామని, ధాన్యంపై క్వింటాలుకు బోనస్ రూ. 500ఇస్తామని ఎగ్గొట్టారని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు ఎన్నో ఆంక్షలు పెట్టి అర్హులకు అందకుండ చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ హయంలో నియోజకవర్గంలో 3,250 డబుల్ బెడ్ రూమ్స్ కట్టించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తప్పిదాలను నాయకులు,కార్యకర్తలు ప్రజలకు వివరించి స్థానిక సంస్థల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ , పార్టీ మండల అధ్యక్షులు కే.మాణిక్యం, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, కురుమూర్తి యాదవ్, సింగిల్ విండో అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు, నాయకులు మాధవ్ రెడ్డి, రవిప్రకాష్ రెడ్డి, దేగ మహేశ్వర్ రెడ్డి, చిట్యాల రాము, ఇమ్రాన్, మాజీ కౌన్సిలర్లు నాగన్న యాదవ్, ప్రేమ్ నాథ్ రెడ్డి, నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో మంత్రి

## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్ :** రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూర్ లో పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం హైదరాబాద్ మంత్రి నివాసం నుండి ఉదయం 8:00 గంటలకు రోడ్డు మార్గాన బయలుదేరి 10:30 గంటలకు మన్ననూర్ మృగవాణీ గెస్ట్ హౌస్ కు చేరుకుంటారని, అక్కడే స్థానిక రెవిన్యూ అంశాలపై అధికారులతో చర్చిస్తారు. అనంతరం అమ్రాబాద్ పిడబ్ల్యు బీటీ రోడ్డు కు శంకుస్థాపన పనులు, గిరిజన భవనం కాంపౌండ్ వాల్ కు శంకుస్థాపన పనులను భూమి పూజ చేస్తారు. తదనంతరం చెంచు ఆదివాసిలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేయనున్నారు. మంత్రి పర్యటన కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

## పెంపుడు జంతువుల పట్ల జాగ్రత్తలు

## తీసుకోవాలి

**నాగర్ కర్నూల్ :** పెంపుడు జంతువులపై ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు.అదివారం ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్బంగా పెంపుడు జంతువులకు టీకా శిబిరం నిర్వహించారు.ఈ సందర్బంగా కలెక్టర్ బి.సంతోష్ మాట్లాడుతూ జంతువుల ద్వార మనుషులకు వ్యాపించే వ్యాధులపై అప్రమత్తత అవసరమని

అన్నారు.జూనోసిస్ వ్యాధుల నివారణకు,మన ఆరోగ్య రక్షణకు నివారణ కీలకమని పెంపుడు జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే భయంకర వ్యాధులు సోకకుండా ఉండేందుకు జంతువుల యజమానులు వాటికి టీకాలు వేయించాలని,జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించటమే జునోసిస్-డే ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు.ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూలై 6న, జరుపుకుంటామని ఈ జూనోసిస్ వ్యాధి పట్ల జంతు యజమానులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ద్వారానే వివిధ కార్యక్రమాలను,అవగాహనా సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు.జంతు ప్రేమికులకు తమ పెంపుడుజంతువులపై అమితప్రేమ ఉంటుందని కుటుంబసభ్యుల తరహాలోనే పెంపుడు జంతువు పట్ల భిమానం పెంచుకుని పెంపుడు జంతువులకు చిన్నపాటి హాని జరిగినా విలవిలలాడి డిపోతారని ఆ జంతువుల పట్ల సరైన జాగ్రత్తలు తీసుకోకుంటే అవి ప్రాణాంతక వ్యాధులకు కారణమవుతాయని జంతు ప్రేమికులు ప్రతి ఒక్కరూ ఈ విషయాలను గమనించాలని,జూనోసిస్ వ్యాధులు జంతువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధులని వీటిలో రేబిస్,బర్డ్ ఫ్లూ,స్వైన్ ఫ్లూ ఉన్నాయని, జంతువుల పట్ల జాగ్రత్తగా ఉండటం,పరిశుభ్రత పాటించడం,టీకాలు వేయించడంతో జూనోసిస్ వ్యాధులను నివారించుకొని తమ రోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని,జూనోసిస్ వ్యాధుల గురించి అవగాహన పెంచుకోవాలని,జిల్లా యంత్రాంగం వ్యాధుల నివారణకు చర్యలు తీసుకుంటుందని కుక్కలద్వారా వ్యాప్తిచెందే అతిభయంకర వ్యాధి రేబీస్ అని,యాంటీ రేబీస్ టీకాను కోర్సు ప్రకారం కుక్కలకు వేయించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## పేద ప్రజల కంట్లో వెలుగులు నింపుతున్న గొప్ప మనసున్న లీడర్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి..

ప్రముఖ గైనకాలజిస్ట్ డా.రమ్య



**కల్వకుర్తి జులై 6 (ప్రజా జ్యోతి)** కల్వకుర్తి పట్టణం కేంద్రంలోని సీకేఆర్ ఫంక్షన్ హాల్ రెండవ రోజు ఐఖ్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రముఖ గైనకాలజిస్ట్ మానవతా ఫౌండేషన్ ఫౌండర్ డా.రమ్య సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలతో వారి కంట్లో వెలుగులు నింపుతున్న గొప్ప మనసున్న లీడర్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అని కొనియాడారు. కంటి సర్జరీలతో పాటు ఉచిత అద్దాల పంపిణి కూడా చేస్తూ ప్రతి ఒక్కరి కంటి సమస్యకు పరిష్కారం చూపే ప్రయత్నం చేస్తున్నారని వారికి తన ప్రత్యేక అభినందనలు తెలుపుతూ, వైద్య శిబిరానికి విచ్చేసిన ప్రజలతో మాట్లాడుతూ వారికి కంటి చికిత్సలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారికి,ఉచిత కంటి శస్త్ర చికిత్సలు వాటి అవశ్యకతను వివరించి, ఈ సదవకాశాన్ని అందరికీతెలియజేయాలని, కల్వకుర్తి పరిసర ప్రాంత ప్రజలందరు కూడా ఈ ఉచిత కంటి వైద్య శిభిరం సేవలు వినియోగించుకోవాలని అన్నారు. రెండవ రోజు ఉచిత కంటి వైద్య శిబిరానికి 600 మంది హాజరయ్యారని,440 మందికి కంటి పరీక్షలు నిర్వహించి,28 మంది పేషెంట్లను కంటి శుక్లాల సర్జరీ అందించామని,263 మందికి ఉచిత కంటి అద్దాల పంపిణి చేశామనీ ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవతా ఫౌండేషన్ సభ్యులు సందీప్,ప్రవీణ్ లతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, నరేందర్ గౌడ్, జైపాల్ రెడ్డి, యూసఫ్, రఘు, గణేష్, రమేష్నాయక్, శ్రీపతి, శేఖర్, రాఘవేందర్, శ్రీను,నాగిళ్ల శివ, మహేష్, భాస్కర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## సగం కూడా సాగవలే!



-మొదటిపేజీ తరువాయి

సంతరించుకుంటున్నాయి. జూరాలకు వరద ప్రవాహం కొనసాగుతోంది. నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ ఎత్తిపోతల పథకాల పరిధిలోని జలాశయాలకు కూడా నీటిని ఎత్తిపోస్తున్నారు. వీటి పరిధిలోని జలాశయాలు, చెరువుల ఆయకట్టు రైతులు సాగునీటిని విడుదల కోసం ఎదురచూస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో సాగునీటిశాఖ పరిధిలో మొత్తం 7 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. కాలువలకు నీటిని విడుదల చేస్తే పత్తి, మొక్కజొన్న, కందులు తదితర పంటలకు అవసరం అవుతుందని ఆశతో ఉన్నారు. కేఎల్ఐ పరిధిలోని జలాశయాలను నింపి నీరివ్వాలని రైతులు కోరుతున్నారు.

# శ్రమదానంతో ఆదర్శంగా నిలిచిన ఏబీవీపీ

**వనపర్తి బీసీ హాస్టల్లో శుభ్రత కార్యక్రమం నిర్వహణ**



**వనపర్తి ప్రతినిధి, జులై 06 (ప్రజా జ్యోతి):** జాతీయ విద్యార్థి దినోత్సవం, ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) వనపర్తి శాఖ ఆధ్వర్యంలో స్టూడెంట్స్ ఫర్ డెవలప్మెంట్ (ఎస్ ఎఫ్ డి) విభాగం ద్వారా వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బీసీ సంక్షేమ హాస్టల్లో శ్రమదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఏబీవీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హాస్టల్ పరిసరాల్లో పేరుకుపోయిన మలినాలు, ప్లాస్టిక్, పొగడ లేకుండా పెరిగిన గడ్డి, ముళ్ళ మొక్కలు వంటి అపరిశుభ్రతను తొలగించారు. హాస్టల్‌కు శుభ్రమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టల్లో నివసించే విద్యార్థులకు మంచి వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో శ్రమదాన కార్యక్రమం చేపట్టామన్నారు. శుభ్రత మన జీవన శైలిలో భాగం కావాలనీ యువత మారితే సమాజం మారుతుందనే సందేశం ఇవ్వాలనే లక్ష్యంతో ఏబీవీపీ పనిచేస్తోందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సేవా దృక్పథంతో పాల్గొనడమే కాక, హాస్టల్ సమస్యల పరిష్కారానికి తమ స్థాయిలో కృషి చేస్తామని ఏబీవీపీ నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బంటి, నితిన్, ఉమా, రామ్ చరణ్, ఆంజనేయులు, చరణ్, సాయి, రాము తదితరులు పాల్గొన్నారు.

# కురుమూర్తి స్వామి సన్నిధిలో ఘనంగా లక్ష పుష్పార్చన



**దేవరకద్ర జులై 6 ప్రజా జ్యోతి** ఆషాడ శుద్ధ తొలి ఏకాదశి సందర్భంగా ఆదివారం సీసీ కుంట మండల పరిధిలోని కురుమూర్తి స్వామి దేవస్థానం అమ్మాపురం గ్రామం తొలి ఏకాదశి సందర్భంగా స్వామివారికి లక్ష పుష్పార్చన ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. స్వామివారికి అర్చకులు పంచామృత అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో అలంకరణ చేశారు. స్వామివారి ఉత్సవా మూర్తి విగ్రహాలను పట్టు వస్త్రాలతో అలంకరణ చేసి మంటపానికి తీసుకొని వచ్చారు అక్కడ అర్చకులు వేద మంత్రాలతో సందడితో ఆలయ ప్రాంణం అంతా కూడా కిక్కిరిసిపోయినది. ఈ కార్యక్రమంలో ఆలయం పాలకమండలి చైర్మన్ జి గోవర్ధన్ రెడ్డి, మరియు ఈవో మదనేశ్వర్ రెడ్డి, పాలకమండలి సభ్యులు భారతమ్మ, భాస్కరాచారి, గౌని రాము,చక్రవర్ధన్ రెడ్డి, కమలాకర్,బాల వెంకటేశ్వర్లు, మరియు ఆలయ అర్చకులు వెంకటయ్య, సత్యనారాయణ, అనంత విజయ్, మరియు సిబ్బంది భక్తులు తదితరులుపాల్గొన్నారు.

# కన్నుల పండువగా మొహర్రం వేడుకలు





**భారీగా తరలివచ్చి మొక్కలు చెల్లించుకున్న భక్తులు**

**జడ్చర్ల జూలై 5 ప్రజా జ్యోతి** నియోజకవర్గం లోని పలు మండలాలో బాలానగర్,రాజాపూర్ మిడ్జిల్ , నవాబు పేట జడ్చర్ల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో కుల మతాలకతీతంగా మొహర్రం వేడుకలను అత్యంత వైభవంగా కనుల పండువగా నిర్వహించారు. మిడ్జిల్ మండల కేంద్రంతో పాటు బోయిన్ పల్లి, వాడియాల్, మున్ననూర్, కొత్తూరు, వెల్గొమ్ముల, వేముల, మసి గుండ్లపల్లి, రాణి పేట, దోనూర్, వల్లబురావు పల్లి, పూజించారు. మిడ్జిల్ మండల కేంద్రంలో ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. బోయిన్ పల్లి పీర్లు వాడియాల గ్రామానికి వెళ్లి మిడ్జిల్ గ్రామానికి చేరుకోగా పీర్లను చూసేందుకు మొక్కులు తీర్చుకునేందుకు ప్రజలు పెద్ద ఎత్తున వేల సంఖ్యలో తరలి వచ్చారు. అదేవిధంగా మసీద్‌లలో ప్రత్యేకంగా అలంకరించిన పీర్లకు ఆయా గ్రామాల్లో భక్తులు పూలు, దట్టీలు సమర్పించారు. పలు గ్రామాల్లో రాత్రివేళ మహిళల ఆటపాటలతో బతుకమ్మలతో సంప్రదాయ నృత్యాలు చేశారు. హిందువులు, ముస్లింలు కలిసికట్టుగా పీర్ల ఎదుట డప్పుల చప్పుళ్లతో ఆడిపాడిన అలయ్ బలయ్ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. ఆదివారం తెల్లవారుజామున మొహర్రం వేడుకల్లో దారిపోడవునా నీరుపోసి బెల్లం, ఊదు, కుడుకలు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. మిడ్జిల్ మండల కేంద్రంలో మొహర్రం వేడుకల్లో వేల సంఖ్యలో ప్రజలు పాల్గొనడంతో జడ్చర్ల రూరల్ సీఐ నగరాజ్ గౌడ్ నలుగురు ఎస్సైలు ప్రత్యేక పోలీస్ బలగాలతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు. మొహర్రం వేడుకల్లో అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు ప్రజలు యువకులు కులమాతాలకతీతంగా పాల్గొన్నారు.

## పాలెం వెంకన్న ఆలయంలో తొలి ఏకాదశి వ్రతాలు



**నాగర్ కర్నూల్ : జులై 06ప్రజా జ్యోతి** బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల శ్రీ అలర్మెల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆషాడ మాసం ఆదివారం తొలి ఏకాదశి నాడు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు వైభవంగా జరిగినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజచార్యులు తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 226 కుటుంబాలతో సామూహిక వ్రతాలు నిర్వహించి, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత కథను విన్నారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ మనసాని విష్ణుమూర్తి మాట్లాడుతూ శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలను ప్రతి రోజు దేవాలయంలో నిర్వహిస్తున్నామని ఈ ప్రాంతంలోని భక్తులు స్వామివారి సేవలలో పాల్గొనాలని,భక్తులకు పాలెం బాలాజీ అన్నదాన సత్రంలో ఉచితంగా భోజన,అల్పాహారం వసతి ఏర్పాటు చేసినట్లు మాజీ ధర్మకర్త గాడి సురేందర్ అన్నారు. అర్చకులు జయంత్, చక్రపాణి, పురుషోత్తం, ఆర్. శివకుమార్, బాబయ్య భక్తులు,మహిళలు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై అధికారుల నిఘా...?




**తోక ముడిచిన ఇసుక మాఫియా..!**

**ఆగిన అక్రమ ఇసుక రవాణా..**

**దేవరకద్ర జులై 6 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల పరిధిలోని పెద్ద రాజమూర్ వాగులో,నెల రోజులుగా అక్రమ ఇసుక రవాణా దందా జోరుగా సాగుతుండేది. గత రెండు రోజులుగా అక్రమ ఇసుక రవాణాకు ఆదివారం బ్రేకులు పడ్డాయి. రాత్రి పగలు తేడా లేకుండా స్థానికులను బెదిరించి,ఇసుక దందా జోరుగా సాగించిన మాఫియాపై, సోషల్ మీడియాలో కథనాలు రావడంతో ఒక్క సరిగా యంత్రాంగం అలర్టయింది. ఎక్కడికక్కడ అధికారులు నిఘా పెంచడంతో మాఫియా తోక ముడిచింది. అక్రమ ఇసుక రవాణాను నివారించడం పట్ల స్థానిక ప్రజలు,రైతులు యంత్రంగాన్ని ప్రశంసిస్తున్నారు.

## శ్రీశైలం జలాషయానికి కొనసాగుతున్న వరద



**నాగర్ కర్నూల్. జులై 06 (ప్రజా జ్యోతి)** శ్రీశైలం జలాషయానికి సుంకేసుల, జూరాల నుంచి 1.86 లక్షల క్యూసెక్కులు వరద వస్తుంది. పోతిరెడ్డి పాడు నుండి విద్యుత్ ఉత్పత్తి కోసం 10 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 879.30 అడుగులకు చేరింది. నిల్వ సామర్థ్యం 215.80 టీ.ఎమ్.సి.లకు గాను ప్రస్తుతం 180.42 టీ.ఎమ్.సి లుగా ఉందని రాబోయే రెండు రోజుల్లో గేట్లు ఎత్తి వేసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# బిజేపి ఆధ్వర్యం లో శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి 06 జూలై (ప్రజా జ్యోతి)** బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజు నారాయణపేట పట్టణ అధ్యక్షుడు పోషణ వినోద్ అధ్యక్షతన పట్టణంలోని నూతన జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన భారతీయ జనతా వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి మరియు భారత మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమలలో కార్యకర్తలను ఉద్దేశించి కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏక్ దేశ్ మే దో విధాన్ దో నిశాన్ ఔర్ ధో ప్రధాన్ నహి చలేగా నహి చలేగా! నహి చలేగా!! అంటూ ఆరోజు ఆనాటి భారత ప్రధాని జవహర్లాల్ నెహ్రూ మంత్రిమండలి నుండి తన మంత్రి పదవిని తృణప్రాయంగా త్యజించి భారతీయ జన సంఘాన్ని ప్రారంభించి దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్మించి చలో కాశ్మీర్ అంటూ ఆ కాలంలోనే 370 ఆర్టికల్ వ్యతిరేక ఉద్యమానికి పునాది వేసిన శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయాన్ని వారి వారసులుగా భారత ప్రభుత్వం నరేంద్ర మోడీ అమిత్షాల జోడి దానిని రద్దు చేసింది. ఇది వారి ఘన ఘనతవుతే , ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ చీకటి రోజులను వ్యతిరేకిస్తూ ఆమె ఆమె మంత్రిమండలిలో రక్షణ శాఖను నిర్వహిస్తున్న బాబు జగ్జీవన్ రామ్ ఆమె నిరంకుశ నియంతృత్వ ధోరణికి నిరసనగా తన మంత్రి పదవినికి రాజీనామా చేసి లోక నాయక్ జయప్రకాష్ నారాయణ పిలుపుమేరకు జనతా పార్టీలో చేరిన బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కూడా ఈ రోజే జరగడం కాకతాళీయమైనప్పటికీ అయినప్పటికీ ఆ మహానుభావుదు ఇద్దరి లక్ష్యం ఒకటే భారత ప్రజాస్వామ్య పరిరక్షణ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందు నామాజీ జిల్లా బిజెపి కోశాధికారి బిల్డర్ వెంకట రాములు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు మిర్చి వెంకటయ్య మాజీ కౌన్సిలర్లు యాదగిరి నగేష్ గోపాల్ యాదవ్ బి రమేష్ పట్టణ ప్రధాన పట్టణ బిజెపి శాఖ ప్రధాన కార్యదర్శి నక్క సత్యనారాయణ వడ్డే దత్తు, పాండు మొగులప్ప యాదవ్ చేతన్, సీనియర్ బిజెపి నాయకులు ఇనాంధార్ సైదప్ప, అమ్మనూల చందు, కిరణ్ కుమార్ దగే, ఉమాకాంత్ బస్సు దే తదితరులు పాల్గొన్నారు

# మంత్రాలయంలో ఆకట్టుకున్న చిన్నారుల భరతనాట్యం



**దేవరకద్ర జులై 6 ప్రజా జ్యోతి** కల్బుర్గి కి చెందిన గురుదేవి నృత్య కళామందిర్ వారి ఆధ్వర్యంలో ఆదివారము మంత్రాలయంలో చిన్నారులకు ఏర్పాటుచేసిన భరతనాట్య కార్యక్రమం పలువురిని ఎంతో ఆకట్టుకున్నది. గురుదేవి నృత్య కళామందిర్ ఉపాధ్యాయురాలు సంగీత చిన్నారులకు భరతనాట్య కార్యక్రమాలు వారి పాఠశాలలో నేర్పించడం జరుగుతున్నది. చిన్నారులు చదువుతోపాటు భరతనాట్య కార్యక్రమం చేయడము హిందూ సంస్కృతికి అద్దం పట్టే విధంగా ఉంటుందని సంగీత అన్నారు. సంగీత తండ్రి మంజునాథ సహకారంతో చిన్నారులకు ప్రతిరోజు గురుదేవి నృత్య కళామందిర్ పాఠశాలలో భరతనాట్యం నేర్పించడం జరుగుతున్నది. తదుపరి రాఘవేంద్ర స్వామి సన్నిధిలో స్వామివారిని దర్శించుకుని పంచముఖి హనుమాన్ మందిరం వద్ద అక్కడ స్వామిని దర్శించుకుని అక్కడున్నవారు చిన్నారులకు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వనపర్తి పట్టణ కుమ్మరి శాలివాహన సంఘం నూతన కమిటీ అధ్యక్షులుగా బొడ్డుపల్లి వెంకటేష్



**వనపర్తి ప్రతినిధి, జులై 6 (ప్రజా జ్యోతి):** వనపర్తి పట్టణ కుమ్మరి శాలివాహన సంఘం సభ్యులు శనివారం నూతన కమిటీ ఏర్పాటు చేసుకున్నారు. శాలివాహన సంఘం నూతన కమిటీ అధ్యక్షులుగా బొడ్డుపల్లి వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా సూగురు శీను, కోశాధికారి గా గుణగంటి స్వామి, నరసింహ, ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి తిరుపతయ్య, శీను సిద్దేశ్వరం, గౌరవ అధ్యక్షులుగా బొంబాయి కొండన్న, గౌరవ సలహాదారులు బొడ్డుపల్లి కొండన్న, సూగురు వెంకటయ్య, సూగురు రాము, బొడ్డుపల్లి పరుశురాం, సూగురు రామస్వామి, గుణగంటి తిరుపతయ్య లను నియమించారు. నూతన అధ్యక్షులు బొడ్డుపల్లి వెంకటేష్ ను శాలివాహన సంఘం సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాలివాహన సంఘం సభ్యులందరికీ తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం నియమ నిబంధనలు కట్టుబడి ఉంటూ భవిష్యత్తులో శాలివాహన సంఘాన్ని అభివృద్ధి పరుస్తూ ముందుకు తీసుకెళ్లే విధంగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కదలిరండి

-సిఐటియు ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు




**నాగర్ కర్నూల్ : జులై 06** ప్రజా జ్యోతి నాలుగు లేబర్ కోడ్స్ ల రద్దు,కనీస వేతనాల అమలు,ఉద్యోగ భద్రత తదితర సమస్యల పరిష్కారం కోసం జులై 9 న,దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో కార్మికవర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు,ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ ఆదివారం నిర్వహించిన ఓ సమావేశం లో కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మికుల యొక్క హక్కులను కాలరాసే విధంగా ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో పెద్దఎత్తున పాల్గొనాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సహాయ కార్యదర్శి పొదిలె రామయ్య, కేసుమల్ల శివకృష్ణ, కపిలవాయి గోపి పాల్గొన్నారు.

## ఘనంగా ఏకలవ్యుడి జయంతి వేడుకలు



**మహబూబ్ నగర్ జూలై 6 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఏకలవ్యుడి జయంతి వేడుకలు తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబెద్దుల్లా కొత్వాల్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎరుకల జాతికి విద్య ఉద్యోగ సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యతను ఇస్తామన్నారు. తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు లాల్ కోట శ్రీనివాసులు మాట్లాడుతూ ఎరుకలకు స్థానిక సంస్థల్లో, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించి, నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హక్కుల సాధన కొరకు పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎరుకల ఉద్యోగ కార్మిక గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ధర్మాపూర్ గ్రామంలో ఘనంగా పండుగ సాయన్న జయంతి

ప్రతి ఒక్కరూ పండుగ సాయన్నను ఆదర్శంగా తీసుకోవాలి



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 6:** మహబూబ్ నగర్ మండలం ధర్మాపూర్ గ్రామంలో ఆదివారం నాడు పండుగ సాయన్న జయంతిని పురస్కరించుకొని ధర్మాపూర్ గ్రామంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పండుగ సాయన్న జయంతి కార్యక్రమం నిర్వహించారు అనంతరం గ్రామీణ క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులను అందించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమకారుడు మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పండుగ సాయన్న నవల రచయిత బెక్కెం జనార్ధన్ హాజరై ఆయన మాట్లాడుతూ దొరల భూస్వాములకు రజాకార్లకు వ్యతిరేకంగా ధర్మ పోరాటం చేసి ఆనాటి ప్రజల ఆత్మగౌరవానికి ప్రతికగా పండుగ సాయన్న నిలిచాడన్నారు. పండుగ సాయన్నను ఆదర్శంగా తీసుకొని పండుగ సాయన్న ఆశయాలను ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకుపోవాల్సినటువంటి బాధ్యత మనందరిపై ఎంతైనా ఉందన్నారు.పదిశాతం జనాభా లేని అగ్రవర్ణ కులాలవారు రాజ్యాధికారం చేస్తుంటే తొంబై శాతం జనాభా కలిగిన బిసి ఎస్సీ ఎస్టీ వర్గాలకు చెందిన ప్రజలు ఓటుకు యంత్రాలుగనే ఉన్నారన్నారు. ఓట్లు మనవే సీట్లు మనవే అనే సిద్ధాంతాన్ని ఆచరణలోకి తెచ్చినప్పుడే రాజ్యాధికారం దిశగా అడుగులు పడతాయన్నారు. గ్రామ గ్రామంలో పండుగ సాయన్నను ఆదర్శంగా తీసుకొని ఓటు చైతన్యంతో మన ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టకుండా ముందుకు వెళ్లాలన్నారు. అణిచివేతను దోపిడిని అన్యాయాన్ని ప్రశ్నించినప్పుడే పండుగ సాయన్న ఆశయాలను నెరవేర్చిన వాళ్ళమవుతమని తెలిపారు.పల్లెల్లోని పెత్తందారులను ఓటు ఆయుధంతో రాజకీయ సమాధి చేయాలన్నారు.బహుజన రాజ్యాధికారం దిశగా గ్రామాలలోని యువత బిసి ఎస్సి ఎస్టీ వర్గాలన్నీ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు మెట్టుకాడి ప్రభాకర్ పండుగ సాయన్న సామాజిక సేవ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ బీసీ ఉద్యమ నాయకులు మైత్రి యాదయ్య తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రచార కార్యదర్శి బోల యాదయ్య మండల అధ్యక్షుడు తుపాకుల చంద్రుడు మండల ప్రచార కార్యదర్శి కోడూరు వెంకటే రాములు గూడెం ఆంజనేయులు మురళి ఆలూరి ఆంజనేయులు వాకిటి జంగయ్య ఎం విజయ్ కుమార్ గౌడ్ పసుల నరేందర్ చింతకాయల లోకేష్ కొర్నే నవీన్ గూడెం కృష్ణయ్య బక్కి నరేందర్ గూరకొండ తిరుపతయ్య, వాకిటి దయాకర్ బక్కి వెంకటేష్ బక్కి హరి చింతకాయల వెంకట్ రాములు బోల నవీన్ తుపాకుల కేశవులు చింతకాయల గణేష్ తుపాకుల విజయ్ పోలీస్ శివశంకర్ పసుల నర్సిములు వాకిటి చిన్న రాజు గూరకొండ యాదయ్య చింతకాయల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

జిల్లా కన్వీనర్ గోలి సుదర్శన్ రెడ్డి



**కల్వకుర్తి జులై 6 (ప్రజా జ్యోతి):** టి యు డబ్ల్యు జె ( ఐ జె యు)నాగర్ కర్నూల్ జిల్లా నాల్గవ మహాసభలు ఈనెల 8 వ తేదిన నిర్వహిస్తున్నట్లు జిల్లా కన్వీనర్ గోలి సుదర్శన్ రెడ్డి తెలిపారు..వారు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలో శ్రీపురం రోడ్డు లోని రూబీ గార్డెన్ లో ఉదయం 10 గంటలకు సభ ఏర్పాటు చేస్తామని చెప్పారు. 8 వ తేదీన జరిగే మహా సభ ఉదయం నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జరగనుంది అని, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, శాసనమండలి సభ్యులు కూచుకుల్ల దామోదర్ రెడ్డి , శాసనసభ్యులు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణ రెడ్డి ,కూచుకుల్ల రాజేశ్వర్ రెడ్డి లు హాజరు కానున్నారు అని తెలిపారు. వారితో పాటు యూనియన్ పెద్దలు విరహత్ అలీ రాష్ట్ర అధ్యక్షులు, కె రామ్ నారాయణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నగునూరి శేఖర్,ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు, మధు గౌడ్ రాష్ట్ర కార్యదర్శి హాజరవుతారని తెలిపారు. కాబట్టి జిల్లాలోని మన యూనియన్ మండల నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు , యూనియన్ సభ్యులు అందరూ ఈ మహాసభకు హాజరై మహాసభ ను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు

## ప్రతి మంగళవారం జాతరే!

జగిత్యాల జిల్లా: మంగళవారం వస్తే చాలు.. ఆ ఆలయంలో భక్తుల సందడి ఉంటుంది. ఆ రోజు జరిగే జాతరకు భక్తజనకోటి తరలి వస్తుంది. ఆ విశిష్ట ఆలయం మెట్‌పల్లి మండలం వెల్లుల గ్రామంలో ఉంది. ఇక్కడి ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద ప్రతి మంగళవారం జరిగే జాతరకు విశేషంగా భక్తులు తరలి వస్తున్నారు. గ్రామ శివారులో రహదారి పక్కనే చెట్టు రూపంలో ఉన్న ఈ ఆలయానికి.. ఇటీవలి కాలంలో భక్తుల తాకిడి పెరిగింది. ప్రతి మంగళవారం ఇక్కడ జాతర జరగడం విశేషం. ఇక్కడి ఎల్లమ్మకు ఎన్నో మహిమలు ఉన్నాయని భక్తులు విశ్వసిస్తుంటారు. ప్రతి వారం జరిగే జాతరకు చుట్టు పక్కల గ్రామాల నుంచే కాకుండా.. ఇతర జిల్లాలు, మహారాష్ట్ర నుంచి భక్తులు భారీగా తరలివస్తున్నారు.

**సుమారు 300 ఏళ్ల క్రితం..**

ఎక్కడైనా ఆలయంలో దేవుడు, దేవత ఉండడం.. భక్తులు పూజిస్తుండటం సహజం. కానీ ఇక్కడ చెట్టునే దైవంగా భావించి పూజలు చేస్తున్నారు. మెట్‌పల్లి మండలం వెల్లుల గ్రామ శివారులోని ఒక చెట్టు కింద.. సుమారు 300 ఏళ్ల క్రితం ఎల్లమ్మ తల్లి వెలసింది. ప్రసిద్ధిగాంచిన ఈ ఆలయం వద్ద ప్రతి మంగళవారం జాతర జరుగుతోంది. ప్రతి వారం జరిగే జాతర సందర్భంగా మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులు భారీగా తరలి వస్తున్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా వివిధ జిల్లాలు, మహారాష్ట్ర నుంచి తరలి వస్తున్నారు. అమ్మవారికి బెల్లం, పుట్నాలు, కల్లు సమర్పించి కోళ్లు, పొట్టేళ్లను బలిస్తున్నారు. కుటుంబ సమేతంగా వంటలు చేసుకొని సహపంక్తి భోజనం చేస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే జనాలతో ఈ ప్రాంతమంతా ప్రతి మంగళవారం సందడిగా మారుతుంది.

**బావినీటితో స్నానం ఆరోగ్యకరం**

ఎల్లమ్మ ఆలయానికి వచ్చే భక్తులు అక్కడి బావి నీటితో స్నానం చేస్తారు. ఈ బావిలోని నీటితో స్నానం చేస్తే చర్మవ్యాధులు తొలగిపోతాయని నమ్మకం. పురాతన కాలం నుంచి వస్తున్న ఈ ఆచారాన్ని ఇప్పటికీ కొనసాగిస్తున్నారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్న తర్వాత..

## ఈ నెల 8న,రెడ్డి జాగృతి ఆత్మీయ సన్మాన మహోత్సవం



నాగర్ కర్నూల్. జులై 06 (ప్రజా జ్యోతి) ఈనెల 8న, హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో నిర్వహించే రెడ్డి జాగృతి ఆత్మీయ సన్మాన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రెడ్డి జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండకింది మాధవరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డి జాగృతి బలోపేతానికి కృషిచేస్తానని 24 గంటలు అందుబాటులో ఉంటానని అన్నారు. రెడ్లలో చాలామంది పేదవారు ఉన్నారని ఆర్థికంగా వెనుకబడిన రెడ్ల కోసం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి బీదలకు సహకారాలు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఘనంగా శ్యాం ప్రకాష్ ముఖర్జీ జన్మదిన వేడుకలు



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 6:** మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం సల్కర్ పేట్ గ్రామంలో డాక్టర్ శ్యాం ప్రకాష్ ముఖర్జీ జన్మదిన వేడుకలను బూత్ అధ్యక్షుడు వెంకటయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి పాల్గొని నివాళులు అర్పించారు కార్యక్రమంలో మహమ్మదాబాద్ మండల అధ్యక్షులు మూస నరసింహ విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు అంజిలయ్య కాకి నరేష్ ఎంపీటీసీ వెంకటేష్ సొంటెం వెంకటేష్ గ్రామ కమిటీ అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సిగాచి ఇండస్ట్రీస్ పేలుడు ఘటనలో 41కి చేరిన మృతులు..

### ఇంకా దొరకని 9 మంది ఆచూకీ

సంగారెడ్డి: పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి ఇండస్ట్రీస్ పేలుడు ఘటనలో మరొకరు చనిపోయారు. పటాన్‌చెరు ధృవ దవాఖానలో చికిత్స పొందుతున్న జితేందర్ అనే కార్మికుడు మృతిచెందారు. దీంతో మృతుల సంఖ్య 41కి చేరింది. ఈ ఘటనలో మరో తొమ్మిది మంది ఆచూకీ తెలియాల్సి ఉన్నది. పేలుడు ధాటికి కార్మికుల శరీర భాగాలు ఛిద్రమవై పరిశ్రమలోని యంత్రాలకు అతుక్కుపోయాయి. దీంతో తమవారి ఆచూకీ కోసం కార్మికుల కుటుంబ సభ్యులు సిగాచీ ఇండస్ట్రీస్ వద్ద పడిగాలు గాస్తున్నారు. ప్రమాదం సంభవించి ఏడు రోజులైనా కార్మికులను గుర్తించడంలో ఎలాంటి పురోగతి లేదంటూ కార్మిక సంఘాలు ఆందోళనకు దిగాయి. ప్రమాద స్థలాన్ని పరిశీలించడానికి వెళ్తున్న కార్మిక సంఘాల నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. కాగా, సిగాచి పరిశ్రమ పేలుడు ఘటనలో తీవ్రంగా గాయపడి ధృవ హాస్పిటల్‌లో